

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

08 పేజీలు | శనివారం 04 నవంబర్ 2023 | www.navatelangana.com



తొలి రోజు 15 నామినేషన్లు

- వివిధ పార్టీలు, స్వతంత్రుల నుంచి నామినేషన్లు దాఖలు
- హుజూర్‌నగర్ ,దేవరకొండ, భువనగిరిలో నిల్

నవతెలంగాణ-మిర్యాలగూడ

నవంబర్ 30న జరగనున్న శాసనసభ ఎన్నికలకు గాను శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్‌ను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. అనంతరం నామినేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ మధ్యాహ్నం మూడు గంటలకు ముగిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15 నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారులు పేర్కొన్నారు. నామినేషన్ల కేంద్రాల వద్ద సీఆర్‌పీఎఫ్ బలగాలతో పాటు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కేంద్రాల నుంచి 100 మీటర్ల దూరం వరకు రాకపోకలను నిలిపి వేశారు. నామినేషన్లు వేసే అభ్యర్థులతో పాటు ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించారు. మిర్యాలగూడ నాగార్జునసాగర్‌లో ఎన్నికల వ్యయ పరిశీలకులు డీఎం నింజె సందర్శించి ఎన్నికల అధికారులతో మిగతా 7లో...

కాంగ్రెస్‌కు...
అధికారంలోకి రావాలని లేదు

- నాన్చుడి ధోరణి నచ్చకనే ఒంటరి పోరు
- సీపీఐ(ఎం), సీపీఐలు కలిసి 40 స్థానాల్లో పోటీ
- వామపక్ష అభ్యర్థులను గెలిపించాలి
- బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి
- చట్టసభల్లో వామపక్షాల అవసరముంది
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్‌అధికారంలోకి రావాలని ఆ పార్టీ నాయకులకే ఇష్టం లేదని, పొత్తుల విషయంలో నాన్చుడి ధోరణి అవలంబిస్తుండడంతో తాము ఒంటరిగా పోటీ చేసేందుకు నిర్ణయించామని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మిర్యాలగూడలోని టీఎన్ఆర్ గార్డెన్‌లో ఆ పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాష్ట్ర రాజకీయాలలో కమ్యూనిస్టు పార్టీలు కీలకంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ఇండియా కూటమిలో ఉండి మతోన్మాద, అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించాలని ప్రజా ఉద్యమాలు చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో కలిసి రావాలని కాంగ్రెస్ తమతో సంప్రదింపులు జరిపిందని, సీట్ల సర్దుబాటు విషయంలో కాలయాపన చేస్తూ ఇబ్బందులు పెట్టిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు ఒప్పుకున్న రెండు సీట్లు కూడా ఇవ్వకుండా జాప్యం చేయడంతో ఒంటరిగా పోటీ చేసేందుకు రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. పొత్తు లేకుండా చేసింది కాంగ్రెస్సేనని విమర్శించారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దించాలంటే కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషించాలని చెప్పారు .అలాంటప్పుడే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అధికారంలోకి రావాలని చిత్తశుద్ధి ఉంటే అందరిని కలుపుకుపోయే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. కొందరు కమ్యూనిస్టు పార్టీలపై అవమానకరంగా మాట్లాడుతున్నారని, అలా మాట్లాడితే భవిష్యత్‌లో ఊరుకోబోమని హెచ్చరించారు. పూటకో పార్టీ మారుతూ ..నిలకడ లేని వాగ్దానాలు చేసే నాయకులకు కమ్యూనిస్టు పార్టీలను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. కాంగ్రెస్ నాన్చుడి ధోరణి వల్ల ఒంటరిగా మిగతా 7లో...

అకాల వర్షానికి ..
అన్నదాత అతలాకుతలం

- రెప్పపాటులో అపార నష్టం
- 3500 ఎకరాల్లో పంట నష్టం



నవతెలంగాణ-నేరేడుచర్ల

గురువారం రాత్రి కురిసిన అకాలవర్షానికి మండలంలోని పంట పొలాలు నేలమట్టమయ్యాయి.ఈ సంవత్సరం ఖరీఫ్ పంటకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి నీరు రాకున్నా, ఉన్న అరకొర నీటి వనరులతో అధికవ్యయం వెచ్చించి రైతులు వరి సేద్యం చేశారు. అయినప్పటికీ వర్షాభావ పరిస్థితుల కారణంగా కొంత పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారు. మిగతా ఉన్న పొలాల్లో పంట తీరా నోటికొచ్చేసరికి గురువారం రాత్రి కురిసిన గాలి వానకు పంట నేలపాలైంది.మండలంలోని రాత్రి కురిసిన గాలివానకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పంట నష్టాన్ని అంచనావేసినష్టపరిహారం చెల్లించాలని రైతన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.సుమారు 3500 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్టు నేరేడుచర్ల ఏఓ ఎస్‌కె.జావేద్ పేర్కొన్నారు. మరోవైపు ప్రతి సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం వరి ధాన్యానికి ఆశాజనకంగా రేటు ఉండడంతో కేవలం వారం, పది రోజుల్లో పంటను కోసి మార్కెట్టుకు తరలించే సమయాన ఇలాంటి ఉపద్రవం రావడం పట్ల రైతులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు.ఫత్తేపురం గ్రామానికి చెందిన మేకల సైదిరెడ్డి, సురేందర్‌రెడ్డికి చెందిన మిగతా 7లో...



ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా పాటించాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు కే జెండగే
- కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

క్షేత్రస్థాయిలో ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన నోడల్ అధికారులు, వివిధ టీముల అధికారులతో మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనందున క్షేత్రస్థాయిలో కోడ్ అమలు కోసం నిఘా వ్యవస్థ, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వైలెన్స్ స్టాటిస్టికల్ తదితర బృందాలు పద్బందీగా విధులు నిర్వహించాలని, ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా మిగతా 7లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
శనివారం నవంబర్ 4, 2023 www.navatelangana.com

ద్విచక్ర ప్రచార వాహనం ప్రారంభం



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గెలుపు కోసం ప్రత్యేకంగా తయారు చేసిన ద్విచక్ర ప్రచార వాహనాన్ని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ప్రారంభించారు. పెద్ద సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి యాదగిరి తన వాహనాన్ని ప్రచారం కోసం ప్రత్యేకంగా తయారు చేయించారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఉన్న అభిమానంతో ఎన్నికల ప్రచారం కోసం ఈ వాహనాన్ని తయారు చేయించుకుని ప్రచారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాండు, దేవుని వెంకన్న, ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నార్కట్ పల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయం అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. పేర్కొన్నారు. శుక్రవారం నార్కట్ పల్లి పట్టణంలోని హోటల్ వివేరా లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు



కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షం లో 12 వ వార్డ్ సభ్యులు జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి. 8 వ వార్డ్ సభ్యులు అజీజ్ బి ఆర్ స్ పార్టీకి రాజీనామా చేసి వారి అనుచరులు ల తో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య ,ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి బచ్చుపల్లి గంగాధర్ రావు ఎల్లారెడ్డిగూడం ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, నార్కట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెర్రిపోతుల భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హోరా హోరీగా కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ, పీజీ స్థాయి అంతర కళాశాలల కబడ్డీ పోటీలను ఓఎస్‌డి ఆచార్య అల్వాల రవి ఆడిట్ సెల్ డైరెక్టర్ డా అంజిరెడ్డి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఎంజి యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో నిర్వహించారు. శుక్రవారం జరిగిన కబడ్డీ పోటీలకు మహిళా జట్లు 12, పురుషుల జట్లు 13 వచ్చినట్లు ఎంజియూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఉపేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా అల్వాల రవి మాట్లాడారు. ఆడిట్ సెల్ డైరెక్టర్ డా అంజిరెడ్డి మాట్లాడుతూ స్నేహితులను గొప్ప అనుభూతిని జ్ఞాపకాలను సొంతం చేసుకోవాలన్నారు. అనంతరం పురుషుల కబడ్డీ పోటీలను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె అరుణ ప్రియ ప్రారంభించారు. స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డాక్టర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను వర్సిటీ ఐయుటి జట్టుకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు కాగా ఈ పోటీలు శనివారం సైతం కొనసాగుతాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అంతర విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపిక చేసి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డా



ఉపేందర్ రెడ్డి, అధ్యాపకులు డా మురళి, డా శ్రీనివాస్ రెడ్డి వివిధ కళాశాలల పీడీలు విద్యార్థులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలు వీరే.. మహిళా కబడ్డీ విజేతలుగా తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ సైనిక మహిళా కళాశాల భువనగిరి, విద్యార్థులు రెండవ స్థానం నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల నల్లగొండ విజేతలుగా నిలిచారు.

తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిచింది

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ - చిట్యాల టౌన్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికే దిక్సూచిగా నిలిచిందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలో మీడియాతో శుక్రవారం మాట్లాడారు. సీఎం కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నా సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలన్నా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపించుకోవాలని



అన్నారు. ఏదైనా పెద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సాంకేతిక లోపం జరగడం సహజమని, రాజకీయ లబ్ది కోసం ఏది పడితే అది మాట్లాడడం మంచి పద్ధతి కాదని అన్నారు. నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగి ప్రజల్లో చులకన కావొద్దన్నారు. కేసిఆర్ ఏది చెబితే అది కచ్చితంగా అమలు చేస్తారనే భరోసా ప్రజలకు ఉందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హనుమంతు, జనార్దన్ రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈవో



నవతెలంగాణ-మునుగోడు

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో నిర్వహించిన ఎస్ ఈ ఏ ఎస్ పరీక్ష కేంద్రాను శుక్రవారం జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మిక తనిఖీ చేశారు . పరీక్ష నిర్వహణను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని ఇంటర్మీడియట్ విద్యార్థులను పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఉత్తమ ఫలితాలను సాధించేందుకు విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు . ఉత్తమమైన ఫలితాలను పొందినప్పుడు పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి గుర్తింపు లభిస్తుందని ఆ లక్ష్యం మేరకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని అన్నారు. పరీక్ష నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రత్యేక అధికారి సంధ్యారాణి తదితరులున్నారు.

మహేశ్వరికి స్పోర్ట్స్ అసోసియేషన్ సన్మానం

నవతెలంగాణ- దేవరకొండ



ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ అండర్14, 17, 19 బాల బాలికల రాష్ట్రస్థాయి సెలక్షన్లో అండర్17 విభాగంలో మైనస్ 40 కేజీస్‌లో నల్గొండ జిల్లా నుండి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన గుండాల మహేశ్వరికి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్విటి మరియు వాకర్స్ తో కలిసి మహేశ్వరిని శాలువాతో సత్కరించి, సర్టిఫికెట్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ ,కోశాధికారి కృష్ణ కిషోర్ , కరాటే మాస్టర్స్ బాలు, వెంకట్, ఆకాష్(మూవీ ఆర్టిస్ట్) డాక్టర్ అల్లం పెళ్లి కిరణ్ కుమార్, హరి ప్రసాద్, మురళి, నరసింహ, డాక్యా నాయక్, డాన్స్ మాస్టర్ జగన్, సైదిరెడ్డి, సునీల్, రవి, నాగేశ్వరరావు, రాంబాబు, దినేష్, మనీ, అంజి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం కుంకుడు చెట్టు పంచాయతీ పరిధిలోని బోనూతల, తూర్పు పూలగూడెం నేరేటోనిగూడెం, కుంకుడు చెట్టు తండాలోని సుమారు 100 కుటుంబాలు తిరుమలగిరి సాగర్ మండలం



ధన్సింగ్ తండా, సీతలా తండాకు చెందిన 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపి రమావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్డం పల్లి వినయ్ రెడ్డి రామావత్ చందు నాయక్ ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ లోని జానారెడ్డి నివాసంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి సమక్షంలో 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈసందర్భంగా కర్నాటి లింగారెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు రామావత్ నారాయణ, ఉపసర్పంచ్ మండల నాయకులు శంకర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ గూటికి బీజేపీ లీడర్

నవతెలంగాణ-మాడుగులపల్లి

'ఘర్‌వాపసీ'లో భాగంగా బీజేపీ పార్టీకి రాజీనామా చేసి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ దామిడి గోపాలకృష్ణ రెడ్డి శుక్రవారం మాజీ సిఎల్ పి లీడర్ కుందూరు జానారెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు వేణు గోపాలరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, కార్య నిర్వాహక అధ్యక్షుడు నరసింహ, మండల పార్టీ బాధ్యుడు సైదిరెడ్డి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరుమర్తి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం స్థానిక కనక దుర్గాదేవి ఆలయంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల కరపత్రాలను విడుదల చేసి రెండవ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు ,పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ మాజీ ఎంపీటీసీ గుండెబోయిన సైదులు, గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి ,శీల సత్యనారాయణ ,కోనేటి ఎల్లయ్య ,జిట్ట చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్, కొల్లోజు శ్రీనివాసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని నాలుగో వార్డుకు చెందిన పలువురు శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకుల అశోక్, పుట్ట మధు, షేక్ అబ్దుల్ తదితరులకు ఎమ్మెల్యే చిరుమర్తి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, నాయకులు జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, చెరుకు బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

సొంత గూటికి చేరిన ఏపూర్ తండా నాయకులు

నవతెలంగాణ-దేవరకొండ

కొండమల్లేపల్లి మండలం ఏపూర్ తండాకు చెందిన 100మంది కాంగ్రెస్ పార్టీ నుంచి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, కేతావత్ బిల్యా నాయక్, నాయిని సుదీర్ రెడ్డి, నీల రవి కుమార్, రమావత్ తులిసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ ఎమ్మెల్యేగా చిరుమర్తిని గెలిపించండి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిరుమర్తి లింగయ్యను నకిరేకల్ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని 18,19 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరిన్ని పెరుగుతాయన్నారు. రైతు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో అమలు చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. దేశంలోనే పథకాల అమలులో కేసీఆర్ ప్రభుత్వం ముందంజలో ఉందని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. ఆయన వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | నవంబర్ 4, 2023 | www.navatelangana.com

నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయం పరిశీలన

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు విజయ్ నెట్కే.శుక్రవారం సాయంత్రం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ఏర్పాట్లపై సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు విజయ్ నేట్కే ఐఆర్ఎస్ ఆర్వో కార్యాలయాన్ని సందర్శించారు.నామినేషన్ ప్రక్రియకు చేసిన ఏర్పాట్లు పెట్టిన రిజిస్టర్లను పరిశీలకులు పరిశీలించారు.ఎన్నికల ఏర్పాట్లపై సూర్యాపేట ఆర్వో కె.వీరబ్రహ్మాచారితో చర్చించారు.ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ వ్యయపరిశీలకులు పలు సూచనలు చేశారు.నామినేషన్ ప్రక్రియలో ఇబ్బందులు తరగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట, ఆత్మకూరు, చివ్వెంల, పెన్‌పహాడ్ తహసీల్దార్లు శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణయ్య ,రంగారావు,



మహేందర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బహుజనులంతా ఏకం కావాలి

- బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

బహుజనులంతా ఏకమై మనకు మనమే ఓటు వేసుకోవాలి తప్ప అగ్రకులాల నాయకులకు ఓటు వేయాల్సిన అవసరం లేదని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం స్థానిక సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఎస్సీ ఉపకులాల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా తాను గెలిస్తే గ్రామంలోకి వచ్చిన ఏ అధికారి అయిన బహుజన కులాల పెద్దలను కలవాల్సిన పరిస్థితి వచ్చే విధంగా చైతన్యం వస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయితే మొదటి ముఖ్యమంత్రిని దళితున్ని చేస్తానని చెప్పి మోసం చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు.మళ్లీ ఎన్నికల సమయంలో దళితబంధు పేరుతో మరొకసారి దళితులను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.వార్డుసభ్యునిగా కూడా గెలవలేని వ్యక్తికి సూర్యాపేట ప్రజలు రెండు పర్యాయాలు ఓట్లేసి గెలిపించారని, ఆయన ప్రజలకు మేలు బదులు తన స్వార్థాన్ని చూసుకున్నాడని ఆరోపించారు.దొరల పిల్లలు ఇతర దేశాలలో



సూర్యాపేటలో..

చదువుతుంటే అణగారిన వర్గాలు ఎస్సీ కాలనీలలో కనీస వసతులు లేని ప్రభుత్వ పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.నకిరేకంటి వెంకన్న సమక్షంలో నిర్వహించిన ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు భిక్షమయ్య గౌడ్, 6వ వార్డు కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగా నాయక్, ఇస్తాల పురం ఎంపిటిసి చెరుకు ఇందిర, పాతర్లపాడు సర్పంచి కేశబోయిన మల్లయ్యయాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామిగౌడ్, బీఎస్పీ నాయకులు శ్రావణపల్లి లలిత, పెరుమాళ్ళ సునీత,భత్తుల సరిత, బొల్లె సైదులు, దాసరి శ్రీను, స్టాలిన్,దాసరి నరేష్‌నాయుడు, ప్రవీణ్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రకులాలల నాయకులకు తగిన బుద్ధి చెప్పాలి

పెన్‌పహాడ్ :రానున్న ఎన్నికల్లో బహుజనులందరూ అగ్రకులాలల నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని బీఎస్పీ అభ్యర్థి జానయ్యయాదవ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఏనుగు గుర్తుకు ఓటేయాలని, కార్యకర్తలు ఇంటింటికీ ఏనుగు గుర్తును పరిచయం చేసి ఓటు వేసేలా ప్రచారం నిర్వహించాలన్నారు.బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలందరూ కలిసి తనను గెలిపిస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బీమపంగు నాగరాజు, నాయకులు ఆవుల అంజయ్య, మున్నావెంకన్న, పాలవెంకన్న, గుణగంటి జనార్ధన్, పేర్ల గణేష్, మున్న సతీష్, పవన్, పేర్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడ?

- గొంతెండుతున్న గిరిజనతండాలు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని కృష్ణపట్టే గిరిజన తండాలు తాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నాయి.వరుణుడు కరుణించక పొలాలు బీడు భూములుగా మారితే, బోరు బావులతో అర కొరగా చేసిన వ్యవసాయం ఎండిపోయింది.పది రోజులపాటు సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకు వదిలిన నీళ్లు తమదాకా రాకపోవడంతో అపార నష్టానికి గురయ్యామని తాండవాసులు ఆవేదన చెందుతున్నారు. తమ చెరువుల్లోకి చుక్క సాగర్ నీరు చేరలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరు బావులలో నీరు రావటం లేదని, కనీసం గ్రామాల్లో వాడకం, తాగునీటికి కటకటలాడుతున్నామని వాపోతున్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన మిషన్ భగీరథ నీళ్లు మాకెందుకు రావటం లేదని ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడూ ఏదో ఒక ప్రధాన సమస్యతో నీటి సరఫరా జరిగిన పాపాన పోలేదంటున్నారు. శుక్రవారం కల్మెట్‌తండాలో గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి మధునాయక్, ఎంపీటీసీ విజయ వెంకట్ తండాలకు నీటి సరఫరా చేయాలని ప్రభుత్వ



అధికారులను డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేటట్లు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, తీవ్ర ఇబ్బంది ఉన్న తండాలలో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని కోరారు. నీటి కొరత ఇంకా తీవ్రత రూపం దాల్చితే ప్రజలు రోడ్ల మీదికి రావాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వాపోయారు.ఈ కార్యక్రమంలో బనావత్ వెంకటి నాయక్, మోతిలాల్ నాయక్, సందీప్‌నాయక్, బాలునాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షునిగా నక్క నరేశ్‌గౌడ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ 143 యూనియన్ వర్కింగ్ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు నక్క నరేష్‌గౌడ్ ఎన్నికయ్యారు.ఆ యూనియన్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు క్రాంతికుమార్ ఎన్నికపత్రాన్ని నరేష్‌గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నరేష్‌గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు డి.ఉషశ్రీ, పట్టణ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వి.మహేష్,సలహాదారుడు పండ్ల నాగరాజు, తేజస్ పాల్గొన్నారు.

హెల్తీ పై హాస్పిటల్‌లో ఉచిత డయాలసిస్ సౌకర్యం

నవతెలంగాణ-సూర్యాపేట

అదనపు వసతులు,అత్యాధునిక సేవలు కలిగి 'అప్‌గ్రేడ్' అవుతూ విస్తరించబడుతున్న హెల్తీపై హాస్పిటల్‌లో ఏదేని హెల్త్‌కార్డు కలిగి ఉన్నవారికి ఉచితంగా డయాలసిస్ సేవల్ని అందించడానికి అనుమతుల్ని సాధించింది.శుక్రవారం స్థానిక హాస్పిటల్ లో వ్యవస్థాపక చైర్మెన్ మతకాల చలపతిరావు మాట్లాడారు.ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ లాంటి హెల్త్ కార్డ్స్ కలిగి ఉన్న మూత్రపిండ రోగులకు తమ ఆస్పత్రిలో ఉచితంగా డయాలసిస్ సేవల్ని అందించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు అవసరమైన ప్రజలు రోగులు ఈ సేవలను విని యోగించుకోవాలని కోరారు.



'పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి'

నవతెలంగాణ-నేరేడుచర్ల

గురువారం రాత్రి కురిసిన అకాలవర్షంతో నేరేడుచర్ల మండలంలోని వరి పంట నేలపాలైనందున రైతులకు పంటనష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లిశేఖర్‌రావు డిమాండ్ చేశారు.గురువారం స్థానిక అరిబండిభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.అకాల వర్షంతో వేలాది ఎకరాల్లో వరి పంట నేలపాలైందన్నారు.ఆరుకాలం కష్టపడి పండించిన పంట తీరా చేతికి వచ్చే సమయంలో వర్షం రూపంలో



నేలపాలు కావడం చాలా బాధాకరమన్నారు.నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, పట్టణ నాయకులు నీలా రామ్మూర్తి, కుంకు తిరుపతయ్య,అల్వాల శ్రీధర్, కోదాటి సైదులు,ఎస్‌కె.జానీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ముంచడానికి సిద్ధమైన కోమటిరెడ్డి బ్రదర్స్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కాంగ్రెస్‌ను ముంచడానికి కోమటిరెడ్డి బ్రదర్స్ సిద్ధమయ్యారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలో అన్ని సీట్లు గెలుస్తామని ప్రగల్బాలు పలికిన మీకు వామపక్ష పార్టీలు లేకుండా అన్ని సీట్లు గెలుస్తారో లేదో ఆత్మ పరిశీలన చేసుకోవాలని విమర్శించారు. మునుగోడు ఎన్నికలలో వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్‌గా ఉండి తమ్ముడికి వ్యతిరేకంగా ప్రచారం చేయలేక విదేశాలకు వెళ్ళిన ఆయన ఈ రోజు నీతులు చెబుతున్నాడా అని ప్రశ్నించారు. కమ్యూనిస్టులుగా తాము సూత్రబద్ధ వైఖర్ని అవలంబిస్తామన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-చిలుకూరు

తాటి చెట్టుపై నుండి పడిన గీత కార్మికుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని మడ్డి అంజిబాబు అన్నారు.శుక్రవారం మండలంలోని పాలన్నారం గ్రామానికి చెందిన గుండు రాంబాబు సోమవారం తాటి చెట్టు



ఎక్కుతుండగా తాటి చెట్టు పై నుండి కిందపడినందున ఆయన్ని పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తాటిచెట్టు పైకి ఎక్కుతుండగా ఒకసారిగా మోకు తెగిపోవడంతో కింద పడిపోయాడు. మోకాలు దగ్గర తొంటిలో వెన్నుపూస బర్రెటెంకలు విరిగిపోయినాయి. తలకు బలమైన గాయాలయ్యాయని,ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సంఘం సొసైటీ అధ్యక్షులు మండల వీరస్వామి, పనస వెంకన్న, గోపగాని వెంకన్న,మామిడి సైదులు, శేషు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-చింతలపాలెం

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ తనను ఎన్నుకున్నారని తెలిపారు.కాంగ్రెస్ విజయమే ధ్యేయంగా, హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సైనికులుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేయాలని కోరారు.అనంతరం బ్లాక్ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అరుణ్‌కుమార్, కార్యదర్శిగా బెల్లంకొండ వెంకటనారాయణ, ప్రదాన కార్యదర్శిగా రామకృష్ణారెడ్డి, కోశాధికారిగా సీతారెడ్డి, ఉపాధ్యక్షుడుగా జ్ఞానయ్య, ప్రచారకార్యదర్శిగా అంజిరెడ్డి, కోటయ్యను ఎన్నుకున్నారు.

తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఒక మహిళగా తాను పోటీ చేస్తున్నానని తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి కోరారు.శుక్రవారం మిర్యాలగూడరోడ్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మహిళలు తనను పెద్ద ఎత్తున ఆదరించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగలేదన్నారు.తనకు ఒకసారి అవకాశం కల్పించి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నుకున్నట్టయితే పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు. నియోజకవర్గం పై తనకు అవగాహన ఉందని, తనను



ఆదరించి ఎన్నుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు కోరారు. శుక్రవారం హైద్రాబాద్‌లో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో చౌటుప్పల్ మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, అల్లాపురం సర్పంచ్ కొలను శ్రీనివాస్‌రెడ్డి, ధర్మోజిగూడెం సర్పంచ్ చిన్నం లావణ్యమల్లేశం, రెడ్డిబావి సర్పంచ్ పెద్దిటి హేమలతచంద్రారెడ్డి, నారాయణపురం మండల బీజేపీ అధ్యక్షులు జక్కలి విక్రమ్‌యాదవ్‌లు బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరికొంతమంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించి, ఓట్లు అభ్యర్థించాలని కోరారు. కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మునగాల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, నందగిరి శ్యామ్‌గౌడ్, భీమిడి వెంకట్‌రెడ్డి, నరేశ్ పాల్గొన్నారు..

బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలభివృద్ధి

- ప్రజలకు సేవ చేసుకోవడానికి మరోసారి అవకాశం ఇవ్వండి
- గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్



బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, కేసీఆర్ మార్గదర్శకంలోనే తెలంగాణ ఏర్పడ్డదని ఆయన ఆలోచనతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని బి ఆర్ ఎస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం, యాదగిరిగుట్ట మండలంలోని మైలార్ గూడెం, వంగపల్లి, రామాజీపేట, పెద్ద కందుకూరు, చిన్న కందుకూరు, బాహు పేట, తాళ్ల గూడెం, అహ్మద్ నగర్, మహబూబ్ పేట, మల్లిగూడెం, చోల్లేరు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ముచ్చటగా మూడోసారి బి ఆర్ ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉందని, కెసిఆర్ పేదల పక్షపాతి అని, బడుగు బలహీన వర్గాల నాయకుడు అని అన్నారు. తెలంగాణను బంగారు తెలంగాణ మార్చడానికి మరోసారి అవకాశం ఇవ్వాలని అన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే సేవ చేసుకోవడానికి మరోసారి అవకాశమివ్వాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత యాదగిరిగుట్టను అభివృద్ధి చేసుకోవడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీతోటకూరి అనురాధ బీరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, బీసీ సెల్ మండలాధ్యక్షులు కవిడే మహేందర్, పీఏసీఎస్ చైర్మెన్ రాంరెడ్డి, కోల వెంకటేష్, మైలార్ గూడెం సర్పంచ్ కాదురి రజిత, ఉపసర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గోపాల వెంకటేష్, వంగపల్లి ఉపసర్పంచ్ రేపాక స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చిన కృష్ణస్వామి, ఎంపిటిసి రేపాక మౌనిక, చంద్రగాని జహంగీర్, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్, రామాజీపేట సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, మొగిలి పాక రామచందర్, తాళ్ల గూడెం సర్పంచ్ ఈదులకంటి భాస్కర్, చొల్లేరు సర్పంచ్ తోటకూరి బీరయ్య, మహబూబ్ పేట సర్పంచ్ ఆరే స్వరూప మల్లేష్ గౌడ్, రంగారెడ్డి, కట్ట విశ్వేశ్వర్ రెడ్డి, కసగు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

ఎవరెన్ని కుట్రలు చేసినా గెలిచేది బీఆర్‌ఎస్సే

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా గెలిచేది బీఆర్‌ఎస్ మాత్రమేనని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని కాపుగల్లు, కూచిపూడి, కూచిపూడితండా, రెడ్లకుంట, అడ్లూరు గ్రామాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మండలపరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దొంతగాని అప్పారావు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ రెండో రోజు ప్రచారంలో భాగంగా కాపుగల్లు గ్రామం లో ప్రజలు భారీ సంఖ్యలో తరలొచ్చి ఘనస్వాగతం పలికారు.బీఆర్‌ఎస్ మేనిఫెస్టో సంక్షేమపథకాలకు ఆకర్షితుడై పార్టీలో చేరానని దొంతగాని అప్పారావు తెలిపారు.రాబోవు రోజుల్లో గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.తన తండ్రి దొంతగాని సత్యనారాయణ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. మండలపరిధిలోని కూచిపూడి గ్రామంలో భారీఎత్తున ర్యాలీలో గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా వడ్లకుంట గ్రామంలో ఎమ్మెల్యేకు నాయకులు రవి, సతీష్ ఆధ్వర్యంలో గజమాల వేసి సత్కరించారు.అనంతరం గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు తక్కెళ్ళపల్లి రవీందర్, మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి, ఎంపీపీ చింతా కవితారాధారెడ్డి, మండలఅధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, కార్యదర్శి శెట్టి సురేష్‌నాయుడు, సర్పంచ్ సైదానాయక్, ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు, బాబురావు, గ్రామ శాఖ అధ్యక్షులు అబ్దుల్ నబీ,అప్పారావు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. శుక్రవారం దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని అంబటి వాని గూడెం సర్పంచ్ మాచర్ల అంజయ్య మరియు వార్డు సభ్యులు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొండమల్లేపల్లి మండలం ఘాజీ నగర్ ఎంపీటీసీ లక్కీ దాస్ నాయక్, చెన్నారం మాజీ ఎంపీటీసీ లాలు నాయక్‌లు శుక్రవారం మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. దేవరకొండ పట్టణంలోని రజకులు పున్న వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి, ఎంపీపీ జానీ యాదవ్దే, మున్సిపాలిటీ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వడిత్య దేవేందర్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్స్, సిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, రుక్మ రెడ్డి, మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్మ, సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సీత్య నాయక్, సర్పంచ్ పాండు నాయక్, యాదయ్య పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఐకార్ పీహెచ్‌డీ పరీక్షలో సత్తా చాటిన నేరేడుచర్ల వాసి

నవతెలంగాణ-నేరేడుచర్ల



భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్) 2023 సంవత్సరానికి సంబంధించి పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో నేరేడుచర్ల పట్టణ విద్యార్థి సత్తా చాటాడు.నేరేడుచర్ల మండలకేంద్రానికి చెందిన చిత్రం అరుణ్ తేజ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ కేటగిరీ లో మొదటి స్థానం సాధించి ముందు వరుసలో నిలువగా, జాతీయ స్థాయిలో 6వ ర్యాంకు సాధించి తన ప్రతిభ కనబరిచాడు.వివరాల్లో కెళ్తే... నేరేడుచర్ల పట్టణానికి చెందిన దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన చిత్రం విశ్వనాథ్, ఉదయశ్రీ దంపతుల పెద్ద కుమారుడైన అరుణ్ తేజ చిన్న వయస్సులోనే ప్రతిభను చూపడంతో గమనించిన తల్లిదండ్రులు కుమారుడిని చదువులో ప్రోత్సహించి కష్టపడి చదివించారు. తండ్రి న్యాయవాది,తల్లి అంగన్వాడి టీచర్ గా పనిచేస్తున్నారు. పదో తరగతి వరకు నేరేడుచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో చదివిన అరుణ్ తేజ ఇంటర్మీడియట్ హైదరాబాద్ చైతన్యపురిలోని శ్రీ చైతన్య కళాశాలలో పూర్తి చేశాడు.అనంతరం అగ్రికల్చర్ మీద ఆసక్తితో డిగ్రీకి బదులుగా అగ్రికల్చర్ కళాశాలలో చేరేందుకు ప్రవేశ పరీక్ష రాసి అర్హత సాధించాడు. దీంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలో కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలోని అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ కోర్సు తీసుకొని తన చదువును కొనసాగించాడు. అనంతరం ఎమ్మెస్సీ ఐకార్ పరీక్షలో జాతీయస్థాయిలో 17వ ర్యాంకు సాధించి ఇందిరాగాంధీ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాయ్‌పూర్‌లో పీజీ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఐకార్ పీహెచ్ డీ 2023 ప్రవేశ పరీక్షలో అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ విభాగంలో జాతీయ స్థాయిలో 6వ ర్యాంకుతో తన ప్రతిభ చాటాడు.దేశంలోనే అత్యున్నత విశ్వవిద్యాలయం భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఎఆర్ఐ) న్యూఢిల్లీలో పీహెచ్‌డీ సీటు సాధించాడు.కుమారుడు ఇంతటి స్థాయికి ఎదగడం గర్వంగా ఉందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.భవిష్యత్‌లో వ్యవసాయశాస్త్రవేత్తగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ధ్యేయంగా పెట్టుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అరుణ్ తేజను స్నేహితులు,బంధువులు ,పూర్వ పాఠశాల అధ్యాపక బృందం, పట్టణవాసులు అభినందించారు.

గ్రామాల సమగ్రాభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ



గ్రామాల సమగ్రాభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. ఎన్నికల పచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని వాటర్ ట్యాంక్ తండ, భాగ్య తండ, చిల్లాపురం, కుంటకింది తండ, ఐలాపురం, కుర్యాతండ, టిక్యా తండ, జంకు తండ, వెంకటాద్రిపాలెం, శ్రీనివాసనగర్, దుబ్బతండ తదితర గ్రామాల్లో ప్రగతి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెల్ల రేషన్ కార్డు దారులందరికీ అన్నపూర్ణ పథకం ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని, ఆసరా పెన్షన్, రైతు బంధు లబ్ది దశలవారీగా పెంపుదల చేస్తామన్నారు. ప్రతీ ఇంటికి కెసిఆర్ బీమా అందిస్తామని వివరించారు.గత పదేళ్ళలో గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం కెసిఆర్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. శ్రీనివాసనగర్ గ్రామ పంచాయితీ రాష్ట్రస్థాయి లోనే గాక దేశంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందని, దీనికి మనమందరం గర్వపడుతున్నామని చెప్పారు. అధికారంలోకి మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి మాజీ ఎంపీపీ తిరుపతమ్మ మాజీ మార్కెట్ చైర్మన్ చిట్టిబాబు నాయక్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.



ఇస్త్రీ చేస్తా.. ఓటేస్తావా పెద్దయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం

బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగడి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని వినూత్నంగా ప్రచారం చేసినా మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్‌ఎస్ కల్లుర్తి రామచంద్రారెడ్డి,శుక్రవారం మండల కేంద్రంలోనూ ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఇస్త్రీ చేస్తా .. ఓటేస్తావా పెద్దయ్య అంటూ కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల్లో ప్రతి వాహనాన్ని పరిశీలించాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని చెక్ పోస్టులలో పటిష్ట నిఘా ఉంచాలని ప్రతి వాహనాన్ని పరిశీలించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు విజయ్ నెట్కే సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాలకు నియమించిన ఎస్ఎస్‌టీఎఫ్ఎస్‌టీ, వీఎస్ బృందాలు అలాగే పోలీస్ బృందాలతో వ్యయ ఖర్చులపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావుతో కలిసి మాట్లాడారు. జిల్లా అంతటా నియమించిన బృందాలు కచ్చితంగా అన్ని చెక్‌పోస్ట్‌లలో గట్టి నిఘా పెంచాలని సూచించారు.అక్రమంగా తరలించే మద్యం, నగదు, బంగారం, వెండి, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవాలని సూచించారు.నియోజక వర్గంలో పనిచేసే బృందాలు రోజువారీ నివేదికలు అందించాలని సూచించారు.అకౌంటింగ్ టీం, సహాయ వ్యయ పరిశీలకులు రోజు వారీ వ్యయ నివేదికలు ఎన్నికల విభాగానికి అందించాలన్నారు.చెక్‌పోస్టుల్లో స్వాధీనం చేసుకున్న నగదు, వెండి, బంగారం, ఇతర వస్తువుల వివరాలను జెడ్పీ సీఈఓ ద్వారా తెలుసుకున్నారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, నియమించిన బృందాలు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అన్ని కమిటీలకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టామని జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్టుల్లో గట్టి నిఘా ఉంచి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటికే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా ఉంచామని సబ్ డివిజన్ ల పరిధిలో ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీస్ బందోబస్తు కల్పించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక, జెడ్పీ సీఈఓ సురేష్ కుమార్, డీఎస్పీ నాగభూషణం, ఆబ్కారీ పర్యవేక్షకులు అనిత, డీఈఓ అశోక్, డీసీఓ శ్రీధర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధలు తొలగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాల



తెలంగాణ రాష్ట్రంలో ప్రజల బాధలు తొలగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఎంతో అవసరమని నకరేకల్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలో పిట్టంపల్లి, పేరపల్లి, ఏపూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరము మాట్లాడుతూ వచ్చిన పది సంవత్సరాలలో సామాన్య మానవుడు పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ఇచ్చిన ఇచ్చిన 6 గ్యారంటీలు తీసుకొచ్చి ప్రతి సామాన్య మానవుని కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచి బిఆర్‌ఎస్ పార్టీలోకి వెళ్లి ఈ ఐదు సంవత్సరాలు ఇతను చేసిన అభివృద్ధి ఏమీ లేదు కాబట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం అని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ ఐదు సంవత్సరాలకే కుంగిపోయింది కానీ కాంగ్రెస్ పార్టీ కట్టిన నాగార్జునసాగర్ 70 ఏళ్లకు వరకు కూడా చెక్కుచెదరకుండా ఉందన్నారు. మొదటి నామినేషన్ పత్రాల పై పేరెపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం సంతకం చేశారు.పేరెపెల్లి , ఏపూరు గ్రామలలో ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పున్నకైలాస నేత హాజరై మాట్లాడుతూ కరోనా లో ప్రజలు వైరస్ చేరి ఇబ్బందులు పడుతున్న తరుణంలో నీకు నేనున్నానని భరోసా చెప్పి భయభ్రాంతులను పారదోలే విధంగా చేశారని గుర్తు చేశారు.కరొనతో చనిపోయిన మృతుల బంధువులు దూరంగా ఉండడంతో నేనున్నానని ముందుకు నడిచి అంత్యక్రియలు చేసిన వేముల వీరేశం ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఏపూరి గ్రామంలో ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంటు అబ్జర్వర్ శాంతపిలిప్ హాజరై మాట్లాడారు. తదనంతరము కాంగ్రెస్ పార్టీలో వేముల వీరేశ్ ఆధ్వర్యంలో చేరడం జరిగింది చేరిన వారు మాజీ సర్పంచ్ ఉప్పుల అంజయ్య, గోపగోని సత్యనారాయణ, వేల్లంకి శంకరాచారి బండా సురేష్,స్వామి చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,కాటం వెంకన్న, పెరపెల్లి సర్పంచ్ అంతటి వెంకటేశం గౌడ్,వెలిమినేడు సర్పంచ్ దేశపోయిన మల్లమ్మ, తాళ్ళవెల్లం సర్పంచ్ జనగాం రవి, ఏపూర్ సర్పంచ్ సుర్గి లింగస్వామి,ఆవుల యాదయ్య, అందే రాములుమేడి కృష్ణయ్య,నారగోని దుర్గయ్య, సామరామిరెడ్డి, పాలం కృష్ణయ్య, గుమ్మి కృష్ణారెడ్డి ,తాటి సరోజన, వలిగొండ లక్ష్మయ్య,తాటి సోమలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పార్టీలో ఎవ్వరైనా సీఎం కావచ్చు

- ఒక్క ఎమ్మెల్యే లేని కిరణ్ కుమార్ రెడ్డి సీఎం కాలేదా
- కేసీఆర్ ఎనిమిదవ నిజాం
- విలేకరుల సమావేశంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కాంగ్రెస్ ప్రజాస్వామ్య పార్టీ ఎవరైనా సీఎం కావచ్చు అని ఒక్క ఎమ్మెల్యే కూడా లేని కిరణ్ కుమార్ రెడ్డి సీఎం కాలేదా అని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎనిమిదవ నిజాం ఎద్దేవా చేశారు. సోనియాగాంధీని విమర్శించే స్థాయి కేసీఆర్, కేటీఆర్ లకు లేదని స్పష్టం చేశారు. ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీది త్యాగాల కుటుంబమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించి ప్రతి పైసా ను రికవరీ చేస్తామని తెలిపారు. పనికిమాలిన శాఖలకు మంత్రులను నియమించి డబ్బులు దండుకోవడానికి ప్రధాన శాఖలకు సీఎం కేసీఆర్ మంత్రులను నియమించలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే దోచుకున్నదంతా బయటకు కక్కిస్తామని స్పష్టం చేశారు తెలంగాణ పాలల్లో దక్షిణ తెలంగాణలో ఒక ప్రాజెక్టు పూర్తి చేయలేదని కేసీఆర్ మూడోసారి గెలిపిస్తే మోసపోతామని గోస పడతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాను ఏ స్థానంలో ఉన్న తనకు రాజకీయ జన్మనిచ్చిన నల్గొండ నియోజకవర్గాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని, నల్గొండ నియోజకవర్గంలో మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేస్తానని వెల్లడించారు.

ఇస్త్రీ చేసి ఓటడిగిన కోమటిరెడ్డి

నల్లగొండ పట్టణంలోని 35 వ వార్డులో ప్రచార కార్యక్రమంలో భాగంగా రాఘవేంద్ర కాలనీలో ఇస్త్రీ షాపు వద్దకు వెళ్లి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇస్త్రీ చేసి ఓటు ను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఇస్త్రీ చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఎన్నికఖుఎష్ణు పోటీ చేయని వారు సీఎం పదవి కోసం పోటీ

నవతెలంగాణ-దేవరకొండ



ఎన్నికలలో పోటీ చెయ్యడానికి దమ్ము లేని వారు సీఎం పదవి కోసం కాంగ్రెసులో పోటీ పడుతున్నారని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సాయి శివ గార్డెన్లో 9వ వార్డు కౌన్సిలర్ , రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో దేవరకొండ ప్రాంతంలో ఆడ శిశువుల అమ్ముకునే దీనస్థితి ఉండేదన్నారు. సీఎం కేసీఆర్ వచ్చిన తరువాత శిశు విక్రయాలకు విముక్తి కలిగిందన్నారు. మళ్లీ వచ్చేది కెసిఆర్ ప్రభుత్వం అని, బి ఆర్ఎస్ పార్ట రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్ కు సముచిత స్థానం కల్పిస్తామన్నారు అంతకుముందు పట్టణంలో వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు నుండి డిండి రోడ్డులోని సాయి శివ ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ హనుమంతు చంద్రయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే, టిఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్, జిల్లా సమన్వయకర్త చెరుకు సుధాకర్ గౌడ్ ,కేతావత్ బిలియా నాయక్ ,వర్త్య రమేష్ నాయక్ ,కంకణాల వెంకట్ రెడ్డి ,దేవరకొండ జడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, నీల రవికుమార్ ,నాయిని సుధీర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యం



- ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

గ్రామాలభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. భువనగిరి మండలం హన్మాపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఒట్టు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి చూపించారన్నారు .మరోసారి అధికారంలోకి వస్తే వస్తే రూ 400 కి గ్యాస్ సిలిండర్ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందజేయనున్నట్టు తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మి మోస పోవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, కృష్ణ, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కుతాడి సురేష్,వల్లపు విజయ్, ఎలిమినేటి మహేందర్ రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాం

- మరొకసారి ఆశీర్వదించి అభివృద్ధికి సహకరించాలి
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



గత ఎన్నికల్లో తను ఇచ్చిన హామీ మేరకు మామిడాల గోదావరి గూడెం వాగుపై వంతెన నిర్మాణం పూర్తి చేశామని, గోదావరి గూడెం వద్ద 4.50 కోట్లతో చెక్ డాం నిర్మాణం చేశామని, ప్రతి గ్రామంలో కోటికి పైగా నిధులు ఖర్చు చేసి సిసి రోడ్లు నిర్మించామని,వందల మందికి సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం అందజేశామని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి రాష్ట్ర పార్టీ కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఇవన్నీ పూర్తి కావాలంటే మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలని పేర్కొన్నారు. నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి తనను గెలిపించాలన్నారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి చాడా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ దేశంలోని అగ్రస్థానంలో ఉందన్నారు. అనంతరం సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు లొడంగి గోవర్ధన్, వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్ రెడ్డి, గోదావరి గూడెం ఎంపీటీసీ ఊట్కూరు సందీప్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు గాదె సంధ్య విజయ రెడ్డి,కడారి రామలింగయ్య, మార్త సైదులు, ఎస్కే మొయిజ్, నాయకులు వనపర్తి నాగేశ్వరరావు,కందుల లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ శంకర్ రెడ్డి, వనపర్తి జ్యోతి కొండ స్వరూప పోలరాజు, బొల్లెద్దు వెంకన్న, నవీన్ బిక్షం ఇస్త్రారి,నాగయ్య దొంతం నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి దామోదర్ రెడ్డి ఓంకార్ జన్నారెడ్డి, ఎం. శ్రీను, మాజీ సర్పంచ్ జానయ్య, చిరంజీవి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘన పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాల్సిన అధికారులు మండలంలో కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లు పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు.కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నా మండల స్థాయి అధికారులపై ఉన్నంత స్థాయి అధికారులు చర్యలు తీసుకునేనా?అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని పలు గ్రామాలలో వివిధ అభివృద్ధి పనుల కోసం నిర్మించిన శిలాఫలకాలు ఆయా పార్టీల స్తూపాలు దర్శనమిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీనికి తోడు ఓటర్లను ప్రభావితం చేసేందుకు అధికార పార్టీ నాయకులు సిసి రోడ్లు నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.ఇదేం పనులనీ కొంతమంది ప్రశ్నిస్తే గతంలో మంజూరైన రోడ్లను చేపడుతున్నామని అధికార పార్టీ నాయకులు సమాధానం చెబుతున్నట్లు తెలిసింది.

తండ్రి గెలుపు కోరుతూ తనయ ప్రచారం



నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని సంగెం గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కూతురు పైళ్ల మన్విత రెడ్డి కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు గుర్తుకు ఓట్లు వేసి పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని ఆమె ప్రజలకు వివరించారు.ఆమె వెంట రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సరకంటి వెంకట్ రెడ్డి,స్థానిక సర్పంచ్ కీసరి రాంరెడ్డి,ఉపసర్పంచి చింతకుల వినోద నాగరాజు,కానుల కృష్ణ గౌడ్,తాడురి యాదగిరి, వరికుప్పల మల్లయ్య,గ్రామశాఖ అధ్యక్షుడు ఉండాడి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ లం పాండ్వ తావమ్మ మల్లేశం,నర్సింహ, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

5న సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ స్థాయి సమావేశం



జిల్లాకార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి అసెంబ్లీ ఎన్నికల్లో నిర్వహించాల్సిన కర్తవ్యాలు, తగిన ప్రణాళికను రూపొందించడం కోసం నియోజకవర్గ విస్తృత సమావేశాన్ని ఈ నెల 5న స్థానిక సుందరయ్య భవన్లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరుకానున్నట్టు తెలిపారు. సమావేశానికి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలంతా హాజరుకావాలనికోరారు.

బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్ లో చేరికలు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, బీజేపీల నుండి కైతాపురం సర్పంచ్ గుడ్డేటి యాదయ్య ఎనగండి తండ ఉప సర్పంచ్ కరంటోతు లచ్చు నాయక్ మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించి ఓట్లు అడగాలని కోరారు. కెసిఆర్ ను గద్దెదించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,కాంగ్రెస్ మండల,యువజన అధ్యక్షులు బోయ దేవేందర్,మాధగోని శేఖర్ గౌడ్, అర్ధ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాజ్‌పూర్‌లో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన వెంకటేష్



నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సామల వెంకటేష్ తన సొంతనిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఫ్లోరిన్ పాడిన పడకుండా వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్, వార్డు మెంబర్లు గంజి సందీప్, బొమ్మరపు కొండలు, పండుగ సారిక కిరణ్, సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్, ఓరుగంటి నాగయ్య, ఉడుత రాజు, రేకల నరసింహ, గుల్లని రాజు, రాంపల్లి మల్లేశం, దేవుని భాస్కర్, కోట గోవర్ధన్, ఎండి యాకూబ్, చంద్రగాని మల్లేశం, బీటుకూరి సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ సభకు ఏర్పాట్లు





నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రం లో ఈ నెల 9 తేదీ క న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించు బహిరంగ సభ స్థలాన్ని, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల.అయిలయ్య పరి శీలన చేశారు.
ఈ కార్యక్రమంలో కాగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బల మీనా రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ పల్లెపాటి నరసింహ, పోల రాములు, ముడుపుల శ్రీధర్ రెడ్డి, కొండం వెంకటేష్, పల్లెపాటి నరేందర్, మచ్చ రమేష్, పోల నవీన్, మచ్చ రాజు, మచ్చ సతయ్య ,కొండం వసంత, కొంగల అండాలు, పల్లెపాటి ఏడ్ల జంగమ్మ పిడుగు యశోద మరి కొంత మంది వారి అనుచరులతో కాంగ్రెస్ పార్టీని వీడి , భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు గ్రామ సర్పంచ్ చిందం మల్లిఖార్జున్, ఎంపీటీసీ సామల వెంకటేష్ ,గ్రామ శాఖ అధ్యక్షులు బొట్టు మల్లేశం, ర్యాకల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ విట్టల్ రఘురామాయ్య మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాత పొట్ట లావణ్య, యూత్ మండల్ ప్రధాన కార్యదర్శి పోల ప్రవీణ్ కుమార్, చిందం హరిబాబు చిగురు పల్లి సోమయ్య, ఒగ్గు శివకుమార్, గుమ్ముల మధు, పల్లెపాటి కొండల్ మధిర వినోద్ గుమ్ముల ప్రవీణ్ కొంగల వెంకటేష్, రాంపల్లి అంజన్ కుమార్, బండిరాళ్ళ బలరాం, తక్కల్లా అశోక్ , సోమన రాజు, పల్లెపాటి అంజయ్య, ఏడ్ల నాగరాజు,అంజన్ కుమార్ పల్లెపాటి సురేందర్, బుగ్గ వెంకటేష, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఆలేరు నియోజకవర్గంలో నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, బీర్ల. ఐలయ్య , యుగతులసి పార్టీ అభ్యర్థిగా కందడి. మనిపాల్ రెడ్డి లు ఎన్నికల అధికారి జి వీరారెడ్డికి నామినేషన్ దాఖలు పత్రాలు అందజేశారు. ఎన్నికల అధికారి ,ఆలేరు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

అధ్వానంగా మారిన రోడ్డు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు జీడికల్లు మధ్యలో పత్తి మిల్లు వద్ద రోడ్డు పైకి ముళ్లపొదలు రావడంతో పాటు, మధ్యలో భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా తయారైందని స్థానికులు బందెల సుభాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు నుండి జీడికల్ మోతుకూరు వెళ్లే దారిలో తూర్పు గూడెం స్టేజి దగ్గర దాదాపు ఆరు నెలల క్రితం వ్యవసాయ పొలాలు దున్నే ట్రాక్టర్ నాగళ్ళు రోడ్డుపై జారడం వల్ల దాదాపు 20 మీటర్ల పొడవు మేర రోడ్డు కోతకు గురై ఓ కాల్వ మాదిరిగా భారీ గుంత తయారైందని, అటు నుంచి ఇటుగా వచ్చే వాహనదారులు దీని గుర్తించక అందులో జారిపడి తరచూ ప్రమాదాలకు గురవుతూ గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సర్వేలు పూర్వ విద్యార్థికి పీహెచ్‌డీ ప్రదానం



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన మేకల స్వామికి ఆధునిక విద్యుత్ ఉత్పత్తి యంత్రాలకు సంబంధించిన అంశంపై పరిశోధన చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ.డాక్టరేట్(పీహెచ్ డీ) పట్టా ప్రదానం చేసింది. శుక్రవారం నిర్వహించిన యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవంలో పిహెచ్ పట్టాను వైస్ చాన్సలర్ అందజేశారు. గుజ్జ గ్రామానికి చెందిన మేకల స్వామి సర్వేలు గురుకులంలో 1986లో పదవ తరగతి పూర్తి చేసుకున్నారు. ఇంటర్మీడియట్ విద్యను క్రిష్ణ సాగర్ (ఖమ్మం జిల్లా) రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో, బి.ఇ.(మెకానికల్ ఇంజనీరింగ్) ఉస్మానియా యూనివర్సిటిలో, యం.టెక్ (మెటలర్జికల్ ఇంజనీరింగ్) ఐఐటి మద్రాసులో పూర్తి చేశారు. ప్రస్తుతము బిహెచ్ఐయల్ (0సెర్చ్ అండ్ డెవలప్మెంట్) బాలనగర్ హైదరాబాదులో అడిషనల్ జనరల్ మేనేజర్ గా సేవలు అందిస్తున్నారు. తమ చిన్ననాటి స్నేహితుడు ఉన్నత స్థానము అదిరోహించడంతో 1986 బ్యాచ్ పూర్వవిద్యార్థులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత దేవరకొండ సంపత్ కుమార్ ఆచార్య, కారం చెడు విజయ్ కుమార్, ఓం ప్రకాశ్, విష్ణు, వెంకటరాంరెడ్డి, డి.శ్రీనివాస్ రావు, బాబురావు, మనోజ్, ఎ.సుధాకర్, భాస్కర్ గౌడ్, అంజన్ (అమెరికా) కె.పి.నర్సింహారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రూ. 20 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని రెడ్డి నాయక్ తండ గ్రామానికి చెందిన కును సోతు వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా గ్రామస్తులందరూ కలిసి అతని కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. హైదరాబాదులోని తార్నాక సురక్ష హాస్పిటల్‌లో వారి బాబు చికిత్స పొందుతున్నాడు. ఆపదలో 20000 ఆర్థిక సహాయం అందజేసిన వారికి వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ లో చేరిన మాజీ కో-ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి పట్టణం 16వ వార్డుకు చెందిన మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ తాజుద్దీన్ భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు కొండ రాము, ఎండీ ఆఫీజ్, అంజాద్, షఫీ, వసీం, ఖాజా, జావేద్, తౌఫిక్, హుస్సేన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పొలిశెట్టి అనిల్ గారు , మేడి జగదీష్, సిద్ధు, అభినయ్, సాయి కిరణ్, ఎలెందర్ పాల్గొన్నారు.

భువనగిరిలో ఎస్సీ ఎస్టీ ఫ్యామిలీ కోర్టును ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-భువనగిరి

జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ జిల్లా కోర్టుతోపాటు ఫ్యామిలీ కోర్టును, మెడిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులతో కలిసి శుక్రవారం జిల్లా ఫోర్ట్ పోలియో జడ్జి, హైకోర్టు జస్టిస్ ఇ.వి వేణుగోపాల్, హైకోర్టు జడ్జి బీమపాక నగేష్, హైకోర్టు జిపి కొమ్ము ప్రవీణ్ ,ఏజీపీలు సైదులు విష్ణు దేవేందర్ లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుడ్ల స్వామి, రాజిరెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు.

తొలి రోజు 15 నామినేషన్లు

మొదటిపేజీ తరువాయి...

సమీక్ష సమావేశం జరిపారు.

నల్గొండ జిల్లాలో....

నల్గొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలు ఉండగా మొదటి రోజు శుక్రవారం మొత్తం 11 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. తొలి నామినేషన్ మల్లిడి వెంకటరామ్ రెడ్డి ఇండిపెండెంట్ గా, రెండో నామినేషన్ను ధనావత్ ఉషా నాయక్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి చెన్నయ్య కు అందజేశారు. దీంతో తొలిరోజు 88- మిర్యాలగూడ నియోజకవర్గంకు రెండు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గంలో మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈ నియోజకవర్గంలో బేరి వెంకటేష్, మాధగోని వెంకటేశ్వర్లు, బుసిపాల్ వెంకటయ్య స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. నాగార్జునసాగర్ నుండి గారి సైదిరెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా ఒక్కరే నామినేషన్ వేశారు నల్గొండ నియోజకవర్గంలో మారం వెంకటరెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పిల్లి రామరాజు యాదవ్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి నామినేషన్ దాతలు చేశారు నకిరేకల్ నియోజకవర్గంలో ముగ్గురు నామినేషన్ దాఖలు చేయక రేకల సైదులు ఇండిపెండెంట్గా చెన్నై లక్ష్మయ్య ఇండిపెండెంట్గా, నూనె వేంకట స్వామి బిఎల్ఎఫ్ పార్టీ తరుపున నామినేషన్ దాఖలు చేశారు. దేవరకొండ నుంచి ఒక్కరు కూడా నామినేషన్ వేయలేదు.

సూర్యాపేట జిల్లాలో...

జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో కోదాడ, సూర్యాపేట రేండు నియోజక వర్గాలలో ప్రజా వాణి పార్టీ నుండి లింగిడి వెంకటేశ్వర్లు నామినేషన్ వేసారు, తుంగతుర్తి నియోజక వర్గం నుండి ఎం సీపీఐ యూ అభ్యర్థి ఎదుల వీర పాపయ్య అలాగే హుజూర్ నగర్ నుండి ఈ రోజు నామినేషన్లు రాలేదని మొత్తం నామినేషన్లు 3 వచ్చాయని కలెక్టర్ వెంకట్రావు తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో...

ఆలేరులో బీర్ల ఐలయ్య నామినేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దాఖలు చేశారు. శుక్రవారం సెంటిమెంట్ కారణంగా భువనగిరి లో ఒక్కరు కూడా నామినేషన్ దాఖలు చేయలేదు. కాగా ఈనెల 6, 8, 9, 10 తేదీలలో ఎక్కువగా నామినేషన్ల వేసే అవకాశం ఉన్నది... ప్రధానంగా తొమ్మిదో తేదీ ఏకాదశి కావడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు అదేరోజు నామినేషన్ దాఖలు చేయనున్నారు.

కోవిడ్ పేషెంట్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



సాధారణ ఎన్నికలలో భాగంగా కోవిడ్ పేషెంట్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించనున్నట్టు జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు విధిగా అన్ని రకాల చికిత్సలు అందించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు, అదేవిధంగా చిన్నారుల ఎదుగుదల కోసం పౌష్టికాహారము అంగన్వాడీల ద్వారా అందించాలని ఆయన తెలిపారు. చిన్నపిల్లల ఎదుగుదలలో సమస్యలు ఉంటే సిడిపిఓలు ఆ చిన్నారులను సంబంధిత పిహెచ్సి డాక్టర్ల వద్దకు తీసుకువెళ్లి వైద్య చికిత్స అందేలా చూడాలన్నారు. డాక్టర్లు కూడా పిహెచ్సి ల వారిగా చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. హెచ్ఐవి పేషెంట్లకు విధిగా ఎక్సరే, స్ప్యూటమ్, ఆర్ట్ చేయాలన్నారు. టీబి టెస్టులు ఇంకా పెంచాలన్నారు. డెంగ్యూ కేసుల విషయంపై డాక్టర్లను ప్రశ్నించగా కొన్ని ప్రాంతాలలో జ్వరాలు తగ్గుముఖం పట్టాయి అన్నారు. అయినా కూడా డెంగ్యూ, ఫీవర్ టెస్టులను కొనసాగించాలని ఆయన ఆదేశించారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్ రిపోర్టులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళా చికిత్సలను మండలాల వారీగా సమీక్షిస్తూ శాలిగౌరారం పీహెచ్సీ కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ ఓ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ తనిఖీ చేయాలన్నారు. డెలివరీలు కొన్ని ప్రాంతాలలో ప్రోగ్రెస్ ఉన్న, మిగతా ప్రాంతాలలో పురోగతి కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గర్భిణీ స్త్రీలు చికిత్స కోసం వచ్చినట్లయితే వారికి విధిగా అంగన్వాడీల ద్వారా భోజన సదుపాయం కల్పించాలన్నారు. డెంగ్యూ కిట్లు, డయాగ్నస్టిక్స్ సెంటర్ కు అవసరమైన వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా కోవిడ్ పేషెంట్లు ఉంటే వారి వివరాలను ఆయా నియోజకవర్గ ఆర్.ఒ.లకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ కొండలరావు, జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపర్డెంట్ లచ్చు, డిసిహెచ్ఎస్ మాత్రు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల కమిషన్ వ్యయపరిశీలకులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ నియోజక వర్గ నామినేషన్ కేంద్రాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యయ పరిశీలకులు డియం. నింజే పరిశీలించారు అనంతరం నియోజకవర్గ పరిధిలోని ఎఫ్ ఎస్ టి., వి.వి.టి,.వి.ఎస్.టి టీం సభ్యులతో సమావేశం నిర్వహించారు నియోజకవర్గం నాలుగు వైపుల నుంచి వస్తున్న వాహనాలను నిరంతరం పరిశీలించాలని సూచించారు అభ్యర్థుల ప్రచార సరళిని వారు వాడుతున్న ప్రచార వాహనాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రతిరోజు నివేదిక అందించాలని సూచించారు. రాజకీయ పార్టీలు తదితర అభ్యర్థులు అనుభూతి పొందిన వాహనాల వివరాలు తీసుకొని ఇంకా ఇతర వాహనాలు ప్రచారానికి వాడినట్లయితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు అభ్యర్థులకు కదలికలపై నిరంతరం పటిష్టమైన నిఘా ఉంచాలని సూచించారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని పద్మశాలి కాలనీకి చెందిన కొక్కుల అనంతయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ శుక్రవారం ఆయనను పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సింగల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు చెరువుపల్లి సైదులు, వంటేపాక సతీష్, చనగాని రాజశేఖర్, వంటపాక నక్షత్, చనగాని నాగరాజు, దైవ సురేష్, నల్గొండ మహేష్, వంటేపాక జానీ, గిరి పాల్గొన్నారు.

అధికారంలోకి రావాలని .. కాంగ్రెస్కు ఇష్టం లేదు

మొదటిపేజీ తరువాయి...

పోటీ చేసేందుకు నిర్ణయించామన్నారు ఇప్పటికే 17 స్థానాలను గుర్తించామని ఇంకా మూడు స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సిపిఐ పార్టీ కూడా కలిసి వస్తుందని ఆశిస్తున్నామని ఇరు పార్టీలు కలిసి రాష్ట్రంలో సుమారు 40 స్థానాలలో పోటీ చేస్తామని చెప్పారు. చట్ట సభల్లో వామపక్షాలు అవసరం ఉందని, ప్రజలు గుర్తించి ఓటు వేయాలన్నారు. ఇప్పుడు అసెంబ్లీలో కమ్యూనిస్టులు లేకపోవడం వల్ల దేవాలయాల్లో పూజలు లేనట్టుగా ఉన్నాయని కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించుకున్నట్లయితే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యకర్తలు నాయకులు సహాయశక్తుల కృషిచేసి వామపక్షాల అభ్యర్థుల గెలుపుకు పాటుపడలన్నారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడే వామపక్షాలను ఎన్నికల్లో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు జరిపే పార్టీలు కేవలం వామపక్షాలేనని చెప్పారు. దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న వారి విధానాలు మారడం లేదని ఏ ప్రభుత్వాలు కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం తాత్కాలిక పథకాలు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. పేదల పక్షాన ప్రజా సమస్యలను అసెంబ్లీ సాక్షిగా వినిపించే వామపక్షాలను ఈ ఎన్నికల్లో గెలిపించి ప్రజలు అండగా నిలవాలని కోరారు. దేశంలో బీజేపీ ప్రమాదకర పార్టీగా మారిందని రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అలాంటి పార్టీలను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ,సూర్యాపేట జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మల్లు నాగార్జున రెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, లక్ష్మినారాయణ, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, మహమ్మద్ హష%శీ%, డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీష్ చంద్ర, రవి నాయక్, భవాండ్ల పాండు రాగిరెడ్డి మంగా రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, పరుశురాములు, వరలక్ష్మి, వినోద్ నాయక్, ఎండి అంజాద్, గాదె పద్మ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి .. అన్నదాత అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి...

పదెకరాల్లో వరి నేలకొరిగింది.

చేతికొచ్చిన పంటనేలపాలైంది

రైతు సంఘం రాష్ట్ర నాయకులు పారేపల్లి శేఖర్రావు



రైతులు ఎకరాకు సుమారు రూ.30 వేల వరకు పంట పెట్టుబడి పెట్టారు.గురువారం రాత్రి కురిసిన అకాలవర్షానికి చేతికొచ్చిన పంటనేలపాలైంది.ప్రభుత్వం పంటనష్టాన్ని అంచనా వేసి రైతులకుపరిహారమిచ్చి ఆదుకోవాలి.

3500 ఎకరాల్లో నష్టం వాటిల్లింది

నేరేడుచర్లఏఓ-ఎస్.కే.జావేద్

మండలంలోని సుమారు 20,682 ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతుందని,గురువారం రాత్రి కురిసిన వర్షానికి సుమారు 3500 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ఒక అంచనాకు వచ్చాం.మండలంలోని నాలుగు క్లస్టర్ లైన చిల్లేపల్లి క్లస్టర్లో 1000 ఎకరాలు, కల్లూరు క్లస్టర్లో 1500 ఎకరాలు, నేరేడుచర్ల క్లస్టర్లో1000 ఎకరాలు, దిర్శించర్ల క్లస్టర్లో 100 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది.నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతాం.

ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా పాటించాలి

మొదటిపేజీ తరువాయి...

అమలు చేయాలని తెలిపారు. వంద నిమిషాలలో ఫిర్యాదులు పరిష్కరించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన సి విజిల్ యాప్ను ప్రజలందరూ సద్వినియోగ చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. సువిధ యాప్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సింగిల్ విండో పద్ధతిలో సకాలంలో అనుమతులు జారీ చేయాలని తెలిపారు. ప్రశాంతంగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, నోడల్ అధికారులు, వివిధ టీముల సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్

నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే తెలిపారు. శుక్రవారం నాడు కలెక్టరేటు కార్యాలయంలో ఆయన మీడియా సెంటరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈరోజు గెజిట్ నోటిఫికేషన్ విడుదల అయి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనదన్నారు. ఈనెల 10 వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. వచ్చిన నామినేషన్లను 13 వ తేదీన పరిశీలించడం జరుగుతుందని, ఈనెల 15 వ తేదీన అభ్యర్థులు ఉపసంహారణ చేసుకోవాలనుకుంటే చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు జిల్లాలోని రెండు నియోజక వర్గాలైన భువనగిరి, ఆలేరు రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, క్షేత్రస్థాయిలో బృందాలు నిఘా నిర్వహిస్తున్నాయని, ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబరు లేదా సి -విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు పరిశీలన



- 8వ తేదీలోగా పనులన్నీ పూర్తి చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

శాసనసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాటుకు తిప్ప ర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాం లో జరుగుతున్న పనులను జిల్లాఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్వి కర్ణన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాం లో అన్ని అరు నియోజకవర్గాలకు కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూం పనులను పరిశీలించారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లు చేయాలని అన్నారు.కౌంటింగ్ హాల్ లో బారి కేడింగ్ ఏర్పాటు పై సూచనలు చేశారు.అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాదాల రక్షణ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ అనంతరం నియోజకవర్గాల వారిగా ఇవిఎం ల భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిసి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూం వద్ద పోలీస్ భద్రతా ఉండాలని సూచించారు.వర్షం పడితే లీకేజీ లేకుండా స్ట్రాంగ్ రూం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని న్నారు.స్ట్రాంగ్ రూం లోకి ఒక వైపు మాత్రమే దారి వుండాలని అన్నారు.రిటర్నింగ్ అధికారి టేబుల్,పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఏర్పాటు పై సూచనలు చేశారు.గోదాం కౌంటింగ్ హాల్ లలో పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,గోడలకు కలరింగ్ చేసి ఈ నెల 8 లోగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తో పంచాయతీ రాజ్ ఎస్ఈ. తిరుపతయ్య,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి.శ్రీనివాసులు,పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు,డియం. నాగేశ్వర రావు తదితరులు ఉన్నారు.

కేసీఆర్ మాటలకు మోసపోతే గోసపడతారు

- నల్లగొండను దత్తత తీసుకొని ఎలాంటి అభివృద్ధి చేయలేదు
- కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- పట్టణంలోని పలు వార్డులలో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్, నల్లగొండ అసెంబ్లీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నల్లగొండలోని 35, 36 , 37వ వార్డులో డప్పు చప్పులు,కోలాట బృందాలతో కాలనీలో ప్రచారం కొనసాగింది.ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించి ఎన్నికల్లో మరోసారి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పద్మా నగర్, రవీంద్ర నగర్ లో కాలనీలలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నల్లగొండను దత్తత తీసుకుంటే తాను కూడా సంతోషపడ్డానని అన్నారు. కానీ దత్తత పేరుతో ఎన్నికలలో లబ్ధి పొంది నల్లగొండను ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఒక్క రోడ్డు వేసి నల్లగొండను అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కెసిఆర్ మాటలకు మరోసారి మోసపోతే గోస పడతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ స్కీములను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని



తెలిపారు. ప్రభుత్వంలో తాను ఏ స్థాయిలో ఉన్న నల్లగొండ అభివృద్దే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పార్టీల తో సంబంధం లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ప్రజలంతా ఈ ఎన్నికల్లో తనకు అండగా ఉండి గెలిపిస్తే వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ బోయినపల్లి శ్రీనివాస్, నాయకులు ఇటికాల శ్రీనివాస్, మొరిశెట్టి నాగేశ్వరరావు, నంద్యాల బ్రహ్మానందరెడ్డి, అవుట రవీందర్, ఇటికాల శ్రీకాంత్ ,సురిగి మారయ్య సూరెడ్డి సరస్వతి ,పాదూరి మోహన్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, సుజాత, పుట్ట వెంకన్న, గడ్డం భరత్ ,గూడశివ, నాంపల్లి భాగ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-రాజపేట

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శుక్రవారం రాజాపేట మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోపేర్కొన్నారు. మండలంలో 80శాతం రైతాంగమే ఇటీవల ముఖ్యమంత్రి సభలో గంధ మల్ల ప్రాజెక్టు అభివృద్ధి గురించి చెప్పారు .దానివల్ల రాజాపేట మండలం రైతాంగానికి సంతోషకరమైన విషయమన్నారు. రైతుబంధు సృష్టికర్త కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతుబంధు లేదు, కరెంటు లేదు 24 గంటల రాష్ట్రం ఒక తెలంగాణ మాత్రమే ఉన్నదని తెలిపారు. మరోసారి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ గెలుస్తారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి సునీత రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, , జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్లు గొల్లపల్లి రాంరెడ్డి ఆర్కాల గాలి రెడ్డి, కాకల ఉపేందర్, గౌటే లక్ష్మణ్ గుంటి మధుసూదన్, షర్టు తిరుమలేష్, నర్సిరెడ్డి, ఖడ్గం స్వామి, మోత్కుపల్లి నవీన్ నరేందర్, మైపాల్ రెడ్డి, సిద్ధులు, రాజు ,దాసు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు డిఎం.నిమ్జే ,ఎం.సతీష్ గురు మూర్తి లు శుక్రవారం దేవరకొండ, నిడమ నూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయాలను జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ తో కలిసి సందర్శించారు. దేవరకొండ,మును గోడ్ నియోజక వర్గాల కు నియమించిన ఎం.సతీష్ గురు మూర్తి,జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ లు దేవరకొండ అర్డిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన దేవరకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయం లో ఎన్నికల సహాయ అధికారి,అకౌంటింగ్ టీమ్, ఏక గవాక్ష పద్దతి ద్వారా అనుమతులు పరిశీలించారు.ఎన్నికల వ్యయ నమోదు కు అకౌంటింగ్ టీమ్ రిజిస్టర్ లను పరిశీలించారు. నాగార్జున సాగర్ నియోజక వర్గానికి సంబందించి నిడమ నూరు తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంను నాగార్జున సాగర్, మిర్యాలగూడ నియోజక వర్గాలకు నియమించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు డి.ఎం.నిమ్జే, జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్వి.కర్ణన్ తో కలిసి సందర్శించారు.రిటర్నింగ్ అధికారి కార్యాలయం లో సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వివిటి టీమ్ ల తో ఎన్నికల వ్యయ నమోదు పై చర్చించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి.విజిల్ ద్వారా మోడల్ కోడ్ ఉల్లంఘనల పై పిర్యాదులు పరిశీలించి పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికల జోరు

- ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి కాంగ్రెస్‌లో చేరికల జోరు ఊపందుకుందని, బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని, అధికార పార్టీ మీద అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై కారుని వదిలి హస్తం గూటికి చేరుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం వలిగొండ, భువనగిరి, బీబీనగర్ మండలాల నుండి భారీ సంఖ్యలో చేరారు. వారందరికీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు బీఆర్ఎస్ ని నమ్మే పరిస్థితి లేదని వారంతా మార్పు కోరుకుంటూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. ఇక భువనగిరి గడ్డ మీద ఎగిరేది కాంగ్రెస్ జెండాయేనని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలోకి చేరిన వారిలో భువనగిరి మండలం బస్వాపురం గ్రామంనుండి బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ఉడుత నరేష్ వారితో పాటు 30 మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ లోకి చేరారు. భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామం నుండి 30 మంది కాంగ్రెస్ లో చేరారు. వలిగొండ రెండవ ఎంపీటీసీ యశోద కొమురయ్య ఆధ్వర్యంలో జిట్టా యువసేన సభ్యులు 30 మంది కాంగ్రెస్ లో చేరారు. బీబీనగర్ మండలం



మాధారం గ్రామ ఎంపీటీసీ జిట్టా రజిత -అమరేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మాధాడి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో 20 మంది నాయకులు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరారు. వలిగొండ మెదటి వార్డు నుండి 40 మంది యువకులు కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మంత్రి జగదీశ్‌రెడ్డి కాన్వాయ్ తనిఖీ

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలను నిర్వహిస్తున్నారు.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కాన్వాయ్‌ని శుక్రవారం సూర్యాపేట సమీపంలోని విజయవాడ -హైదరబాద్ జాతీయ రహదారి పై చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీ చేశారు.ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు మంత్రి పూర్తిగా సహకరించారు.మంత్రి వాహనంతో పాటు ఆయన వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు చెక్‌చేశారు.కారులోని డాష్‌బోర్డ్‌లను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేసి డబ్బు ఉందా? అంటూ ఆరా తీశారు. తమ వాహనం మొత్తం, వెంట ఉండి మరీ, పోలీసులకు చూపించారు.వాహన తనిఖీ అనంతరం మంత్రికి అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

బస్తా ఒక్కంటికి రెండు కేజీల తరుగు ఎత్తివేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ధాన్యం కొనుగోలు విషయంలో తేమ, తాలు ఉందనే సాకుతో బస్తా ఒక్కంటికి రెండు కేజీల ధాన్యం తగ్గించి రైస్ మిల్లర్లు లెక్కచేయడం అన్యాయమని అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు మేకల నాగేశ్వరరావు ఉన్నారు.శుక్రవారం అఖిలపక్ష రైతు సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి బస్తా ధాన్యానికి రెండు కేజీల ధాన్యం తగ్గించడం సబబు కాదని,తద్వారా రైతులు నష్టపోతారన్నారు.గతంలో ఈ విషయంపై అనేకసార్లు స్థానిక రైస్‌మిల్లర్స్ యాజమాన్యం నాయకులతో చర్చించామని, అధికారులతో జాయింట్ సమావేశాలు జరిపినా సమస్య పరిష్కారం కాలేదన్నారు.పదేండ్లుగా పోరాడుతుండగా స్థూలంగా ఒక అంగీకారానికి వచ్చిన అమలు కావడం లేదన్నారు.ధాన్యం కొనుగోలు విషయంలో తగ్గింపు లేకుండా మిల్లర్లు రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నర్సింహారావుకు సీనియర్ నాయకులు గెల్లి అప్పారావు, గజ్జి ప్రభాకర్‌రావు, దొంగరి వెంకటేశ్వర్లు సమక్షంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ రైతుసంఘాల నాయకులు ఇచ్చిన వినతిపత్రంపై తమ సంఘం సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకొని తెలుపుతామన్నారు.ఈ సమావేశంలో అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు కొప్పోజు సూర్యనారాయణ, దుగ్గి బ్రహ్మం, కంబాల శ్రీనివాస్, కాకి అజయ్, టీజేఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి,భిక్షం, పూర్ణచందర్‌రావు, నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకోవచ్చు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ సాధారణ ఎన్నికలు - 2023 లో భాగంగా పోలింగ్ రోజున శాఖాపరమైన విధులలో ఉంటూ, వారి ఓటు హక్కును వియోగించుకోలేని 13 అత్యవసర సేవల శాఖల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోయోగించుకునే వెసలుబాటును ఎన్నికల సంఘం కల్పించిందని జిల్లా పౌర సంబంధాల అధికారి వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పాత్రికేయులను కూడా వారిలో ఒక్కరిగా ఎన్నికల సంఘం గుర్తించింది. కాగా అక్రిడిటేషన్ కలిగి పోలింగ్ అథారిటీ లెటర్ల కోసం కార్యాలయంలో పేర్లు ఇచ్చిన పాత్రికేయులు వారి ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవటానికి ఫారం 12- డి, అక్రిడిటేషన్ జిరాక్స్ ప్రతిని జతచేసి రేపు తేదీ: 04-11-2023 న సాయంత్రం వరకు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయవలసిందిగా తెలుపడమైనది. 12 డి ఫారమ్ లో పేరు, మీడియా పేరు, హోదా, నియోజకవర్గం పేరు, పోలింగ్ బూత్ నెంబర్, పార్ట్ నెంబర్, పని చేస్తున్న నియోజకవర్గం, మొబైల్ నెంబర్ వివరాలు నమోదు చేసి ఎపిక్ కార్డ్, అక్రిడిటేషన్ కార్డ్ జిరాక్స్ ప్రతులతో అందించాలని పేర్కొన్నారు

ఎన్నికల వ్యయంపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి జిల్లాకు నియమించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేశ్ కుమార్, (ఇండియన్ డిఫెన్స్ అక్కౌంట్స్ సర్వీసు) శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో అకౌటింగ్ టీములు, వీడియో వీవింగ్ టీములు, వీడియా సర్వైలెన్స్ టీములు, అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్స్ తో సమావేశమై అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చుపై, రేట్ కార్డ్సు పై, షాడో అబ్జర్వర్ల పని తీరుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్స్పెండీచర్ నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు ఉన్నారు. అంతకు ముందు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు ఎన్నికల పరిశీలకులకు పూల బొకే అందిచి స్వాగతం పలికారు.

ఎన్నికల వ్యయ పరిశీలకులకు స్వాగతం పలికిన అడిషనల్ కలెక్టర్

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ కుమార్ కి పూల బొకే అందించి, శుక్రవారం జిల్లా రెవెన్యూ అదనపుకలెక్టర్ భాస్కరరావు స్వాగతం పలికారు. కార్యాలయంలోకి ఆహ్వానించారు.

ఎంపీ కోమటిరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-పాలకవీడు

ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి లెఫ్ట్ పార్టీలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అనంతప్రకాష్ అన్నారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.కమ్యూనిస్టులుగా మేము సూత్రబద్ధబద్ధవైఖర్ని అవలంబిస్తాం, నామినేటెడ్, మంత్రి పదవులను ఆశ చూపి వామపక్షాలను లొంగదీసుకోవాలంటే కుదరదని విమర్శించారు. మునుగోడు ఎన్నికల్లో సొంత తమ్ముడు బీజేపీ నుంచి పోటీ చేస్తే, కాంగ్రెస్‌కు ప్రచారం చేయకుండా విదేశాలకు వెళ్లిన వ్యక్తి అని విమర్శించారు. ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాలలో అన్ని సీట్లు గెలుస్తామని ప్రగల్భాలు పలికిన మీకు, కమ్యూనిస్టుల పొత్తు లేకుండా గెలవగలరా అని ప్రశ్నించారు. ఆయన కాంగ్రెస్ వామపక్షాల పొత్తులు విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



రాష్ట్రంలో త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు గెలుపొంది కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశముఖ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీలో పలువురికి నియామక పత్రాలను అందజేసి మాట్లాడారు. నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా బెల్లంకొండ వెంకట నారా యణలకు నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య, పులిచింతల అంజిరెడ్డి, రేపాకుల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మండల ప్రధాన కార్యదర్శి రాజీనామా

నవతెలంగాణ-తుంగతుర్తి

వ్యక్తిగత కారణాలవల్ల బీఆర్ఎస్ పదవులకు రాజీనామా చేస్తున్నట్టు ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు తెలిపారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సొంత నిర్ణయం మేరకే రాజీనామా చేస్తున్నామని ,త్వరలోనే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపా ధ్యక్షులు బత్తుల జలంధర్, వీరబోయిన రాములు,అక్కెనపల్లి రాములు, బోయిని లింగయ్య, కొమ్ము లింగయ్య పాల్గొన్నారు.



బరాబర్ తేల్చుకుందాం

- నల్లగొండ, మునుగోడులో కోమటిరెడ్డి బ్రదర్స్‌ను ఓడిస్తా
- నోముల సభలో ఎమ్మెల్యే చిరుమర్తిలింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను జీర్ణించుకోలేని కోమటిరెడ్డి బ్రదర్స్ తనపై విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ఆరోపించారు.శుక్రవారం మండలంలోని నోముల గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. కోమటిరెడ్డి బ్రదర్స్ అన్నదమ్ములు ఒకరు బీజేపీలో, మరొకరు కాంగ్రెస్ లో ఉండి రాజకీయాలు చేయొచ్చుగానీ,అభివృద్ధి కోసం పార్టీ మారిన తనపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.నోముల గ్రామం అమ్మమ్మ ఊరని చెప్తుంటారు కదా.. ఈ గ్రామానికి బ్రదర్స్ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని సవాల్ విసిరారు.ఇక సహించేది లేదు... రానున్న ఎన్నికల్లో నల్లగొండలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని, మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఓడించడమే తన లక్ష్యమన్నారు.నకిరేకల్ ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపుతారని పేర్కొన్నారు.ఈ సమా వేశంలో రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్యయాదవ్, రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, గొర్రెల మేకల పెంపకదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సోషల్ మీడియా పై నిఘా పెంచాలి

- ఫెయిడ్ న్యూస్, ఫెయిడ్ ఆర్టికల్స్ తప్పక పరిశీలించాలి
- వ్యయ ఖర్చులు కచ్చితంగా ఉండాలి
- వ్యయ పరిశీలకులు విజయ్ నెట్కే
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి. ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



శాసన సభ ఎన్నికల సందర్భంగా బ్యాంక్ , డిజిటల్ లావాదేవీలపై ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాల వ్యయ పరిశీలకులు విజయ్‌నెట్కే సూచించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్, బ్యాంక్ లావాదేవీల కేంద్రం, ఇంటిగ్రేటెడ్ ఎలక్షన్ కంట్రోల్ రూమ్‌లను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావు, ఎస్పీ రాహుల్‌హెగ్డే,అదనపు కలెక్టర్ సి. హెచ్. ప్రియాంకలతో కలసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలకు లోబడి ప్రతి అంశం ఉండేలా చూడాలన్నారు.దినపత్రికలు, ఛానల్‌లో వచ్చే ఫెయిడ్ న్యూస్,ఫెయిడ్ ఆర్టికల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, అలాగే గుర్తించిన వార్తలకు తదుపరి చర్యలు చేపట్టాలని, వ్యయ పరిశీలకులు విజయ్‌నెట్ కే సూచించారు. జిల్లాలో జరిగే బ్యాంక్, డిజిటల్ లావాదేవీలపై జరిగే నివేదికలు ఎప్పటికప్పుడు సమర్పించాలని సూచించారు. సోషల్ మీడియాను గట్టిగా కట్టడి చేయాలని, ఆదిశగా చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ మాట్లాడుతూ శాటిలైట్ ఛానల్స్ ,స్థానికంగా వచ్చే కేబుల్స్ ఛానల్స్‌లో వచ్చే ప్రసారాలన్నింటిని రికార్డింగ్ జరుగుతుందన్నారు. ఫెయిడ్‌న్యూస్, ఫెయిడ్‌ఆర్టికల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి చర్యలకై ఆదేశించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసీసీ నోడల్ ఆఫీసర్ వి.సతీష్‌కుమార్, డీఎస్పీ నాగభూషణం, డీపీఆర్ఓ రమేశ్‌కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు, డీఈ మల్లేశం,ఎల్‌డీఎం బాపూజీ, ఎంసీఎంసీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది



నవతెలంగాణ-కోదాడరూరల్

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని రంగాథియేటర్ చౌరస్తాలో డిసెంబర్ 4 చలో ఢిల్లీ రాష్ట్రపతికి కోటి సంతకాల సేకరణలో భాగంగా ఏర్పాటుచేసిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రైతు సంఘం నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు,జై భీమ్ ఫౌండేషన్ చైర్మెన్ మొలుగూరి నాగరాజు, టీఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి చింతాబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు,బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు రెమిడెల రాజు,కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్రంలో మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తొమ్మిదన్నరేండ్ల కాలంలో దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీలపై హత్యలు,దాడులు పెరిగాయన్నారు.సనాతనధర్మం పేరుతో మూఢవిశ్వాసాలు రెచ్చగొట్టి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పిల్లుట్ల శ్రీను, సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, అరే రామకృష్ణారెడ్డి, బాబు,హరీష్,నాగరాజు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి



ఈనెల 11న హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభలను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి అంజయ్య మాదిగ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ నగర్ మాదిగ బస్తీలో విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ మేరకు కరపత్రం విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి ములకలపల్లి రవి మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్‌బాబు మాదిగ, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి బాలయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరుశరాములుమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శ్రీనుమాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు చెడుపాక గంగాధర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు,మల్లెపాక సాయిబాబా,కే నవీన్ కే నవీన్ మాదిగ,భాను ప్రకాష్, నవీన్‌మాదిగ, రాంబాబు, ఎం.లక్ష్మణ్,బి.సాయికుమార్,ఎం.హరేంద్ర,మీ సన్నీ,శ్రీకాంత్, జి.రవి,జి మనోజ్,ఎం.భాను,తదితరులు పాల్గొన్నారు.

కామన్ సర్వీస్ సెంటర్లలో అన్నిరకాల డిజిటల్ సేవలు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

కామన్ సర్వీస్ సెంటర్లలో అన్నిరకాల డిజిటల్ సేవలు అందుబాటులో ఉన్నాయని సీఎస్సీ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీచరణ్ అన్నారు.మండలపరిధిలోని ధర్మాపురం గ్రామంలోని కామన్ సర్వీస్ సెంటర్‌ను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు.ఆయన సీఎస్సీలో అందుబాటులో ఉన్న సేవలైన పాన్‌కార్డ్, ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్, ఈ శ్రమ్, రైల్, బస్సు టికెట్ బుకింగ్, ఆధార్‌తో అకౌంట్ నుండి డబ్బు పొందడం,పీఎంజీ దిశ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎస్సీ నిర్వాహకులు తాడూరి లింగయ్య, మధు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

100 దేశాలలో శాంతి సద్భావనా యాత్ర



నవతెలంగాణ-ఆలేర్‌టౌన్

ఉత్తర అమెరికా 100 దేశాల తెలుగు సంఘాల ఆధ్వర్యంలో, నవంబర్ 9, వ తేదీన ఆఫ్రికా ఖండం లోని బోట్స్ వాన దేశంలో ఈ అపూర్వ యాత్ర ప్రారంభం అవుతుందని, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక చైతన్య ప్రపంచయాత్ర రెండేళ్ళపాటు సాగుతుందని తెలిపారు. 100 శతక పుస్తకాలు రచించిన చిగురుమళ్ళ శ్రీనివాస్, వందే విశ్వమాతరమ్ పేరుతో 100 దేశాలలో శాంతి, సద్భావనా యాత్ర కు శ్రీకారం చుట్టారు. ప్రపంచ సాహిత్య చరిత్రలో అపూర్వమైన ఘట్టంగా చెప్పదగిన ఈ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక చైతన్య యాత్రను తానా అధ్యక్షులు. నిరంజన్ శృంగరపు, తానా పూర్వ అధ్యక్షులు, వందే విశ్వమాతరమ్ చైర్మన్. జయశేఖర్ తాళ్లూరి ఆధ్వర్యంలో జరగడం అభినందనీయమన్నారు. శిరీష తూనుగుంట్ల, డాక్టర్ ప్రసాద్ తోటకూర, వెంకట్ తరిగోపుల, శ్రీనాథ్ కుర్రా, అశోక్ కొల్లా మరియు వంద దేశాల తెలుగు సంఘాల అధ్యక్షులు, అనేక మంది పెద్దల నిర్వహణలో ఈ కార్యక్రమం జరుగుతుందని చేప్పారు. ఈ చారిత్రాత్మకమైన ఘట్టంలో వందకు పైగా సభలు జరగడం విశేషం.

ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వెలుగులు విరజిమ్ముతూ.. తెలుగు సాహిత్య పరిమళాలు వెదజల్లుతూ..విశ్వశాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి రక్షణ, మానవీయ విలువలు వంటి బృహత్ లక్ష్యాలతో ఈ మహా యజ్ఞం జరుగుతోంది. ఆఫ్రికా ఖండం లోని బోట్స్ వాన తెలుగు సంఘం అధ్యక్షులు తోటకూర వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ప్రారంభ కార్యక్రమం జరుగుతుంది. 2023 నుండి 2025 వరకు కొనసాగనున్న ఈ బృహత్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ప్రముఖ సాహితీవేత్త డా. లింగంపల్లి రామచంద్ర , ప్రముఖ విద్యావేత్త శ్రీ ండిరాజుల శంకర్ ఇరువురు కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ "ఈ మహా సంకల్పం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, చిగురుమళ్ళ శ్రీనివాస్ గారికి, తానాకి, ప్రపంచ తెలుగు సంఘాలకి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఆ సంస్థ ఉమ్మడి నల్లగొండ జిల్లా సమన్వయకర్త బండిరాజుల శంకర్ అధ్యక్షతన ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆ సంస్థ సభ్యులు జూకంటి సిద్ధులు, శ్రీ రామకృష్ణ విద్యాలయం అకడమిక్ కోఆర్డినేటర్ తరిగొప్పుల రమేశ్, జయమ్మ, వాణిశ్రీ, పరమేశ్వరి, ప్రసన్న లక్ష్మి, భవాని, దీపిక, కావ్య, లలిత, పావని, రమేశ్, శ్వేత, సరస్వతి, భవాని పాల్గొన్నారు.

'రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి'

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

కాంగ్రెస్ కార్యకర్తలు రాబోయే నాలుగు వారాలు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి డోర్ పోస్టర్లు, ఆరు గ్యారెంటీ పథకాల కర పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం చిల్కాపురం 35 కుటుంబాలు, శీతల తండా, ధన్సింగ్ తండా గ్రామాల నుండి 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ కర్నాటి లింగారెడ్డి, శంకర్ నాయక్ , జిల్లా నాయకులు శాగం పెద్దిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శాగం రాఘవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని చంద్రశేఖర్, సర్పంచ్లు శాగం శ్రవణ్ కుమార్ రెడ్డి, పెంకీస్ పాపిరెడ్డి, లాలూ నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుముని నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుముల అంజి, లాలు నాయక్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు పిట్టల తిరుమల్, శ్రీధరెడ్డి, చిట్టి, చంద్రకళ, కలమ్మ,కో ఆప్షన్ మెంబర్ రహీమ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నాగేండ్ల భాస్కర్ రెడ్డి, కేశావత్ నాగేష్ నాయక్, సాలయ్య, శ్రీను, గోపి పాల్గొన్నారు.



అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి: పైళ్ల వనిత



నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలుబీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనిత అన్నారు శుక్రవారం మండల పరిధిలోని వంక మామిడి గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాంతాన్ని పైళ్ల శేఖర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు అభివృద్ధిని చూసి మరొకసారి మహిళ శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి రైతు సమయమైన సమితి కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పాటీ సుధాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొడిగ మల్లయ్య, మచ్చ యాదగిరి, నాయకులు సురవి శివకుమార్, ఆమెని గంటి పరమేష్ గౌడ్, సత్యనారాయణ, చెక్క నరసింహ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

ఇంద్రియ్యాల కాంగ్రెస్ పార్టీ నుండి పట్నం గణేష్, పట్నం నరేష్, పట్నం శివ, మాకొలు హరి శంకర్, మాకొలు సుదీర్, పవిరాల బాలకృష్ణతదితరులను ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బండి కృష్ణ,నోముల మాధవ రెడ్డి, పెడ్డిరెడ్డి యాదగిరి ఏదునోజు రాము, బండి రవి, బుర్రి రమేష్ రెడ్డి, మాకోలు రఘునధన్, భీమాగోని శ్రీకాంత్,జిట్టా బాలకృష్ణారెడ్డి గౌస్ కొండ గ్రామం నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మర్రి మధు రెడ్డి ,వంగూరి స్వామి, వంగూరి మల్లేష్, ఏనుగు బక్క రెడ్డి, మద్ది అనిల్ రెడ్డి ,గుర్రం లక్ష్మారెడ్డి, మర్రి లక్ష్మారెడ్డి, గుర్రం రాజిరెడ్డి ,మద్ది ప్రదీప్ రెడ్డి ,వంగూరి బుచ్చయ్య ,కందుకూరి దామోదర్, మర్రి శేఖర్ రెడ్డి మర్రి నితిన్ రెడ్డి, వంగూరు కొండల్ వంగూరి రమేష్, వంగూరు శివ, వంగూరి నరేష్ ,కన్నమోని శివ, దుబ్బాక రామ కాంత్, వంగూరి రాజేష్ సుమారు 40 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలతమల్లారెడ్డి ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్, సింగిల్ విండో చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు వాకిటి బాల్ రెడ్డి ,నాంపల్లి రవీందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు .

బీఆర్ఎస్‌కు మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ రాజీనామా

నవతెలంగాణ- రామన్నపేట

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్ శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. అనివార్య కారణాలవల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నానమని తదుపరి కార్యాచరణను త్వరలో తెలియజేస్తానని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఎన్ని రోజులు సహకరించినా ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



గాయపడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని అరూర్ లో శుక్రవారం జరిగింది. పోలీసులు వివరాల ప్రకారం.. మండలంలోని అరూర్ కు చెందిన పర్రె అంజయ్య (45) ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో మృతిచెందాడడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌటుప్పల్ పట్టణంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణానికి చెందిన పాశం కల్పన(35) భర్త రాం నర్సింహారెడ్డి విద్యానగర్ కాలనీలో ఉంటూ టైలర్ గా పని చేసుకుంటుంది. ఈమె సొంత గ్రామం నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని పాశంవారిగూడెం. ఆమెకు కూతురు చనిపోవడంతో అక్కడి నుంచి మానసిక ఒత్తిడి కారణంగా మనోవేదనకు గురైంది. ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పండింది. ఈ మేరకు కేసు దర్యాపుస్తు చేస్తున్న ఇన్‌స్పెక్టర్ ఎస్.దేవేందర్ తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని ఇందుర్తి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు చెరుకు లింగం గౌడ్, సరంపేట గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కాల వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నెమల్ల వెంకటమ్మ, ఎంపీటీసీ ఊరుపక్క సరిత నగేష్,బిఆర్ఎస్ నాయకులు వెన్నెమల్ల నరసింహ,వర్కాల యాదయ్య, ఎడ్ల మల్లేష్, ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, లింగస్వామి, గణేష్, బిక్షం, అబ్బయ్య దామెర లింగయ్య లక్ష్మయ్య, కిషన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ-డిండి

మండలం బురాన్ పూర్ తండా గ్రామ ప్రజలు కాట్రావత్ రాజు నాయక్, వార్డు సభ్యులు, 55 కుటుంబాలు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కి స్వస్తి చెప్పి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ సమక్షంలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా బాలూనాయక్‌ను అధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, ప్రథప్ నగర్ సర్పంచ్ జరుపుల లక్ష్మీ తిరుపతినాయక్, మూన్యనాయక్, కాట్రావత్ రాములు, కాట్రావత్ లక్ష్మణ్, లక్య, శత్రుబావోజీ, చందూలాల్, రమేష్, పరశురాం, చిన్న జగన్, లక్పతి, చంద్య, జేత్య తండా సర్పంచ్ కిషన్ నాయక్ పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈ నెల 6వ తేదీన చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామంలో జరిగేటటువంటి మాదిగల సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ పరిశీలకులు ఆడపు నాగర్జున మాదిగ పోతం సహదేవు మాదిగలు పిలుపునిచ్చారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో మాదిగల విశ్వరూప సభ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సభకు మందకృష్ణ మాదిగ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతం సహదేవులు, అందుగుల తిరుపతయ్య, చిన్న అడిలపల్లి సర్పంచ్ గడ్డం శ్రీరాములు, ఎదుల ఎల్లయ్య, కృష్ణయ్య ,లింగం, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మ సమాజ్ పార్టీ కరపత్రం విడుదల

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు మండల కేంద్రంలో నేడు ధర్మ సమాజ్ పార్టీ మహాసభ ను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు వినోద్ మహారాజ్ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేసి మాట్లాడారు. నేడు మునుగోడులో జరిగే ఈ సభకు ముఖ్య అతిథిగా ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ హాజరవుతారని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి మహరాజ్, మండల కో కన్వీనర్లు రాజ్, లక్ష్మణ్ మండల నాయకులు జగన్, గిరి, శంకర్, మహేష్ పాల్గొన్నారు.